## రసవత్తరంగా ఆర్డీటి క్రీడా పోటీలు



మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ మల్లికార్జున

**తాడిపత్రిటౌన్, జూలై 17 ప్రభాతవార్త**

పేద క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఆర్డీటి నిర్వహిస్తున్న క్రీడా పోటీలు తాడిపత్రి జూనియర్ కళాశాల మైదానంలో గత రెండు రోజులుగా రసవత్తరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున అమ్మాయిల మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమన్నారు. క్రీడల్లో బాగా రాణించాలన్నారు. టోర్నమెంట్‌కు కావాల్సిన సహాయ సహకారాలు కూడా అందించారు. గురువారం అమ్మాయిల విభాగంలో పద్మవాణి, శ్రీవాణి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠంగా సాగిన మ్యాచ్‌లో శ్రీవాణి జట్టు విజయం సాధించింది. శ్రీవాణి జట్టులో శృతికీర్తన 24 పరుగులు సాధించింది. తదుపరి చర్చి స్కూల్, కెజిబివి జూటూరు జట్లు తలపడ్డాయి. ఇందులో చర్చి స్కూల్ జట్టు విజయం సాధించింది. చర్చి స్కూల్ జట్టులో మన్విత 27 పరుగులు సాధించింది. జూటూరు జట్టులో సంగీత 3 వికెట్లు సాధించింది. మధ్యాహ్నం జరిగిన అబ్బాయిల మ్యాచ్‌లో సాయితేజ, మౌర్య స్కూల్ పెద్దపప్పూరు జట్లు తలపడగా ఇందులో మౌర్య స్కూల్ జట్టు విజయం సాధించింది. సీనియర్ క్రీడాకారులు, పిఇటిలు మ్యాచ్‌లను తిలకించారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**నంబులపూలకుంట, జులై 17 ప్రభాతవార్త**

ఎన్‌పికుంటలోని జడ్పి హై స్కూల్‌లోమండల ఎస్సై వలీబాషా ఆధ్వర్యంలో శక్తియాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీసులు మంజుల, తాజుద్దీన్; చలపతి యాప్ వినియోగంపై వివరించారు. ప్రతి మొబైల్‌లో శక్తియాప్ ఉండాలన్నారు. ఆపద సమయంలో మహిళలకు ఈ యాప్ ఉపయోగపడుతుందని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, జులై 17 ప్రభాతవార్త**

నంబులపూలకుంట జడ్పి హై స్కూల్ నుంచి బదిలీపై వెళ్తున్న ప్రధానోపాధ్యాయులు శిరీష, ఇతర ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌నాయక్, హెచ్‌ఎం మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల అభివృద్ధికి నిస్వార్థంగా సేవలు అందించారని ఎంఈఓ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సహకార సంఘం నాల్గవ వార్షిక మహాసభ



మాట్లాడుతున్న డా.వైవీ మల్లారెడ్డి



కార్యక్రమానికి హాజరైన సభ్యులు

**బెలుగుప్ప, జులై 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో గురువారం ప్రగతి రైతు ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం లిమిటెడ్ నాల్గవ వార్షిక మహాసభ నిర్వహించినట్లు ఆ సంస్థ సభ్యులు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్యఅతిధులు ఎఎఫ్ ఎకాలజీ నుంచి సిబిఓ కో ఆర్డినేటర్ భాస్కర్‌బాబు, ఎఫ్‌పిఓ మేనేజర్ రమేష్, ఎంటిఎల్ భవాని, సీఈఓ హరీష్, మండల సిబ్బంది హాజరయ్యారు. స్వయం సహాకారంతో రైతులు పండించిన పంటను ఉమ్మడి సేకరించి టోకు ధరలకు అమ్ముట లేదా శుద్ధి చేసి విలువ జోడించి మార్కెటింగ్‌ను లాభసాటిగా నిర్వహించడం, రైతులకు అవసరమైన విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు సరసమైన ధరలు అందించడం పిఎఫ్ఓ ఉద్దేశం అని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో ఎఫ్‌పిఓ పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించి అధ్యక్షులు వారితో స్వాగతపన్యాసం నిర్వహించారు.. 2024-25 సంవత్సరాలులో చేపట్టిన కార్యక్రమాలు గురించి, 2025-26 కార్యచరణ ప్రణాళిక, 2025-26 ఆడిటర్ నియామకంపైన చర్చ, కొత్త పాలకవర్గ సభ్యుల పరిచయం, వ్యాపార లావాదేవిలు జరిపిన సభ్యులకు అభినందనలు, ప్రతి వాటాదరుడు 5క్యూటిఎల్ పంట అమ్మకాలు పైన చర్చ, రైతు అంగడిలో, సంవత్సరనికి కనీసం 15000/ రుపాయలు వ్యాపారం పైన చర్చ, అనంత సమృద్ధి ప్రోడక్ట్ కొనుగోలు వంటి వాటి గురించి వాటాదారులతో చర్చించారు. తరువాత పాలకవర్గ సభ్యులతో ను వాటదారులతో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. తరువాత డా.వైవీ మల్లారెడ్డి సందేశం వాటా దారులకు రైతులకు వినిపించారు.



## బదిలీపై వెళుతున్న రెవెన్యూ అధికారులకు ఘన సన్మానం



బదిలీపై వెళుతున్న రెవెన్యూ అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

**యాడికి, జూలై 17 ప్రభాతవార్త**

బదిలీపై వెళ్తుతున్న రెవెన్యూ అధికారులను మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశ భవనంలో గురువారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. యాడికి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై వెళ్లిన పౌర సరఫరాల డిప్యూటి తహశీల్దార్ ఎంకె సూర్యనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లను సన్మానించారు. అనంతరం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వారితో వున్న అనుబంధాన్ని, వారితో కలిసి చేసిన సేవలను గుర్తుచేసుకొన్నారు.

## ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి ముందుకు వెళదాం



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి

**తనకల్లు, జూలై 17 ప్రభాతవార్త**

ఐకమత్యంతో మండలంలో వైసిపి బలోపేతానికి ముందుకు వెళదామని వైసిపి మండల కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తనకల్లు మండల కేంద్రంలోని సంజీవరెడ్డి మిషన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ అశోక్‌వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎంపిటిసిలు, సర్పంచులు కార్యకర్తలు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తూ ఐక్యమత్యంతో ముందుకు పోదామన్నారు. రాబోయే కాలంలో కార్యచరణ చేసుకొని వచ్చే ఎన్నికల్లో బిఎస్ మక్బుల్‌ను ఎమ్మెల్యేగా చేసుకోవడానికి ఐక్యంగా కృషి చేయాలన్నారు. మండలంలో ఎటువంటి వర్గపోరు లేదన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోతున్నామని మండలంలోని పలువురు నాయకులు తెలపడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క నాయకుడు వైసిపికి వెన్నంటి వున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో



సిఎంఆర్ఎఫ్ చెక్కులను అంజదేస్తున్న పరిటాల శ్రీరామ్

**రామగిరి, జులై 17 ప్రభాతవార్త**

పేదలు కష్టాల్లో ఉన్నారంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఇద్దరికి ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రామగిరి గ్రామానికి చెందిన మన్నీల శంషాద్‌కి 1లక్ష 15వేల 957రూపాయలు, గరిమేకలపల్లి గ్రామానికి చెందిన ఓబయ్యకి 35వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వెంకటాపురంలోని తన నివాసంలో చెక్కులు అందజేయగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యం విషయంలో కష్టం ఉందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. ఇటు రాప్తాడు, అటు ధర్మవరం నియోజకవర్గాల్లో ఇప్పటికే ఎంతో మందికి ఇలా సాయం అందించారని చెప్పారు.

## మదర్ ప్లాంట్ సాంకేతిక సమస్యలు పరిష్కారం

- శుక్రవారం నుంచి గ్రామాలకు తాగునీరు



సిద్ధం చేయించిన ఎంపిపి, జడ్పిటిసి

**అగళి, జులై 17 ప్రభాతవార్త**

గత 10 రోజులుగా అగళి మండలంలో ప్రజలు శుద్దిజల సమస్యను ఎదుర్కొంటున్నారు. అగళిలోని మదర్‌ప్లాంట్‌కు రొళ్లలో ఉన్న శుద్ద జలం సరఫరా అయ్యేది అక్కడ కొత్తబోరు తవ్వించడం, సంవృద్ధిగా నీళ్ల పడటం, అగళికి సరఫరా చేసే పైప్‌లైన్ తొలగించడం మూలంగా గత 15 రోజులుగా మండలంలో ప్రజలు మంచి నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. సదరు విషయై ప్రభాతవార్త రెండుసార్లు నీటి సమస్యను ఎదుర్కొంటున్న విషయాలపై కథనాలను ప్రచురించింది. ఇందుకు స్పందించిన ఎంపిపి రేణుకా కామరాజు, జడ్పిటిసి ఉమేష్ బోరులో నీరు లేకపోవడంతో రెండు బోర్లను తవ్వించారు. దాంతోపాటు నీటిని శుద్ధి చేసే పరికరాన్ని దాదాపు రూ.6 లక్షలు ఖర్చు పెట్టి తీసుకురావడంతోపాటు కొత్తగా పైప్‌లైన్ ఏర్పాటు చేసి శుద్ధి జలాన్ని సిద్దం చేశారు. సదరు మంచి నీటిని శుక్రవారం నుంచి ప్రజలకు సరఫరాచేయడానికి అంతా సిద్ధం చేసుకున్నారు. ప్రజలకు సత్వరమే మంచి నీటిని అందించాలని గత 15 రోజులుగా తాపత్రయ పడినట్లు ఎంపిపి, జడ్పిటిసి తెలిపారు. ప్రజల నీటి సమస్య పరిష్కారం అయినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి

**యాడికి, జూలై 17 ప్రభాతవార్త**

యాడికి మండలం ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఒక ప్రకటనలో కోరారు. యాడికి మోడల్ స్కూల్‌లో 10వతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయులు లేనందువల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గణితం, సైన్సు, సోషల్ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో కూడా ప్రిన్సిపాల్‌తో సమస్య తీవ్రత గురించి చర్చించామన్నారు. అయితే ప్రిన్సిపాల్ ఆ సమావేశాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయుల భర్తీ విషయమై భరోసా ఇవ్వలేదన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సంబంధిత ఉపాధ్యాయులను సకాలంలో నియమించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేయాలి

- కేంద్ర హోంమంత్రికి విద్యార్థినిలు పోస్టుకార్డుల ఉద్యమం



పోస్ట్ కార్డులను చూపిస్తున్న విద్యార్థినిలు

**తలుపుల, జూలై 16, ప్రభాత వార్త**

ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఏ మంజూరు చేయాలని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల యందు విద్యార్థినిలు కేంద్ర హోం శాఖ మంత్రి అమీషాకు పోస్టు కార్డుల ద్వారా ఉద్యమం చేపట్టారు. పెనుగొండకు చెందిన అడ్వకేట్ ప్రతాప్ రెడ్డిఆదేశాల మేరకు తలుపుల ఆర్డిటి సేవా కన్వీనర్ ఎల్వి రమణ ఆధ్వర్యంలో విద్యార్థులు పోస్ట్ కార్డులు ఉద్యమం చేపట్టారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా లక్ష పోస్టుకార్డుల లక్ష్యంగా ప్రతి మండలం నుంచి 1600 పోస్ట్‌కార్డులు విద్యార్థులు రాసే విధంగా లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మంగళవారం తలుపుల కస్తూరిబా గాంధీ గురుకుల పాఠ శాల విద్యార్థులు పోస్టుకార్డులు రాశారు. ఆర్డిటి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ పేద విద్యార్థులకు చదువుతోపాటు, వారికి కావాల్సిన బట్టలు, పుస్తకాలు అందజేస్తూ విద్యతోపాటు, క్రీడలను సైతం ప్రోత్సహించే దన్నారు. జిల్లాలో పేద రోగులకు అండగా ఉంటూ అనేక ఆసుపత్రులు నిర్మించి కార్పొరేట్ దీటుగా అతి తక్కువ ఖర్చుతో రోగులకు వైద్యాన్ని అందిస్తున్నదన్నారు. ఇటు వంటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ నిధులు నిలిపివేయడం చాలా బాధాకరమన్నారు. వెంటనే బిజెపి ప్రభుత్వం చొరవ తీసుకుని ఎఫ్‌సిఆర్‌ఏ నిధులు పునరుద్దించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు.

## ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు పర్యటనను వియవంతం చేయండి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఎఫ్ నాయకులు

**కదిరి, జులై 17 ప్రభాతవార్త**

ఎంఈఎప్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు ఈ నెల 20న పెనుకొండకు విచ్చేస్తున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్ పిలుపునిచ్చారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఎంఈఎప్ రాష్ట్ర అధ్యక్షులు పెనుకొండ పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా ఉద్యోగుల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై చర్చించడంతోపాటు ఎస్సీ ఉప వర్గీకరణ, ఉద్యోగ భద్రత, పదోన్నతులవంటి అంశాలపై ముఖ్యమైన తీర్మాణాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కావున జిల్లాలోని అన్ని శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మాదిగ ఉద్యోగులు మద్దతు దారులు బహుజన సంఘాల ప్రతినిధులు ఈ సభకు హాజరై సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ జాతీయ నాయకులు ఆనంద్, కదిరి అధ్యక్షులు శ్రీనివాసులు, చిన్నప్పయ్యలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధిల పై శిక్షణ కార్యక్రమం



సిబ్బందితో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో రఘునాథ్ గుప్తా

**నల్లచెరువు జులై 15, ప్రభాతవార్త**

మండలం అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గురువారం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా సచివాల సిబ్బందికి. గ్రామ పంచాయతీల అభివృద్ధిపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయన మాట్లా దుతూ సచివాలయ సిబ్బందికి పంచాయతీల పురోగతిపై ప్రతి ఒక్కరూ శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆయా పంచాయతీలకు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు లేకుంటే వాటి గురించి పై అధికారులకు దృష్టికి తీసుకెళ్తామని సమ స్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శులు ముందుగా ఉండా లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్. జమానుల్లా ఖాన్,మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్. ఏవో రామకృష్ణ. ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ. వైద్యాధికారి అలేఖ్య పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమన్వయకర్తను విమర్శించే పద్ధతి సరికాదు

- స్థాయికి మించి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం




పత్రిక సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ ముండెం రవి కుమార్ రెడ్డి.

**నల్లచెరువు జులై 17, ప్రభాతవార్త**

స్థాయికి మించిన మాటలు మాట్లాడితే తగిన బుద్ధి చెబుదామని మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా ప్రతినిధులతో కలిసి తన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేడు కదిరిలో జడ్పిటిసి భర్త బసిరెడ్డి విశ్వనాథ్ రెడ్డి కదిరి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇంచార్జ్ మక్బుల్ అహ్మద్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని. రాజకీయాల పట్ల కనీసం అవగాహన లేని నీవు మా నాయకుడిని విమర్శించడం హాస్యాస్పదమని. మైనారిటీ బీసీ ఎస్సీ ఎస్టీ బలగ బలహీన వర్గాలకు అండగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా మక్బుల్ అహమ్మద్ పోటీ చేశారని ప్రజానిర్ణయమే శిరోధారంగా ప్రజా నిర్ణయాన్ని స్వీకరించి. నిరంతరం ప్రజల్లో ఉంటూ కార్యకర్తలకు నాయకులకు అండగా వైయస్సార్సీపీ అధికారం లోకి రావడమే ధ్యేయంగా పనిచేసుకుంటూ ముందుకు వెళుతున్నారని. కదిరి నియోజకవర్గం లో ఏ మండలానికి వెళ్లిన మా నేత మక్బుల్అహ్మద్ కు వస్తున్న ఆదరణచూసి ఓర్వలేక వైయస్సార్సీపీలోనే ఉంటూ నియోజకవర్గ అధినేతపై విమర్శలు చేయడం ఎవరిస్థాయి ఏంటో అనిప్రజలు గమనిస్తున్నారని. నీవు చేసిన సవాలను మేము స్వీకరిస్తున్నామని ఎన్నికల్లో సొంత పార్టీకి వ్యతిరేకంగా బెట్టు కట్టావని.అక్రమ వ్యాపారాల్లో నీకు పాత్ర పై ఎక్కడైనా ప్రమాణ కానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో. ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సద్దపల్లి సుమియా, సర్పంచ్ యూసుఫ్, ఆదిమూర్తి, నరసింహారెడ్డి. అక్బర్, మాజీ టెంపుల్ ఛైర్మన్ ఆనంద్ రెడ్డి, పో రెడ్డి వెంకటరెడ్డి,రమణారెడ్డి, హైటెక్ రమణ. రఫీ హరి శ్రీనివాసులు తదితరులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## కందుకూరు గ్రామంలో చురుకుగా ఇంటింటి చెత్త సేకరణ పనులు నిర్వహణ

**ఇన్చార్జి ఎంపీడీవో వెంకట నాయుడు, కార్యదర్శి మల్లికార్జున.**



చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న ఇన్చార్జి ఎంపీడీవో వెంకట నాయుడు.

**అనంతపురం రూరల్, జులై 17 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం కందుకూరుగ్రామపంచాయతీలో ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ పనులు చురుకుగా నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి ఎంపీడీవో వెంకట నాయుడు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. గురువారం కందుకూరు గ్రామంలో కార్యదర్శి, పంచాయతీ కార్మికులు ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ పనులను ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకట నాయుడు, కార్యదర్శి మల్లికార్జునతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి ఉదయం ఏడు గంటలకే వెళ్లి ప్రజల నుంచి తడి పొడి చెత్త ను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా ఉంచాలని పంచాయతీ కార్మికులకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజల నుంచి సేకరించిన తడి పొడి చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అక్కడ నిలువ చేసి ఎరువును తయారు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పురోగతి సూచికపై శిక్షణ కార్యక్రమం



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

**అమడగూరు, జూలై 17 ప్రభాతవార్త**

అమడగూరు మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం పంచాయతీ పురోగతి సూచిక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ మునియప్ప మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని మండల వ్యాప్తంగా రాబోయే ఆర్థిక సంవత్సరానికి గతంలో పురోగతి వివిధ శాఖలవారీగా 516 సూచికల నుండి ప్రస్తుతం 227కు తగ్గించడం జరిగిందని ఈ సూచికల ఆధారం మేరకు అన్ని శాఖల వారు మండలంలోని గ్రామాల్లోని సచివాలయాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాల్లో అభివృద్ధి పురోగతిని కొనసాగించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అపర్ణ, మండల విద్యాశాఖ అధికారి జిలాన్‌బాషు, వ్యవసాయ అధికారి వెంకటరమణచారి, ఎనర్జీస్ ఏపిఒ మధుసూదన్‌రెడ్డి, వెలుగు ఏపిఎం వై.భారతి, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, నరేంద్ర, మమత, రామలింగారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గంగాదేవి, రమేష్‌రెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపిటిసి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జూలై 17 ప్రభాతవార్త**

టిడిపి దాడిలో నష్టపోయినా వైసిపి చుక్కలూరు ఎంపిటిసి మేరీ, భాస్కర్ల కుటుంబానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి గురువారం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. అధైర్యపడవద్దని అండగా వుంటామని ఆయన భరోసా కల్పించారు.

## మన జాగ్రత్తలో మనం ఉండాలి : ఎస్సై

**నంబులపూలకుంట, జులై 17 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎస్సై

నంబులపూలకుంట ప్రాంతంలో దొంగ తనాలు చేస్తున్న గ్యాంగ్ తిరుగుతున్నట్లు గుర్తించబడిందని ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఎస్సై వలిసాబ్ తెలిపారు. రాబడిన సమా చారం ఎస్సై తెలియజేస్తూ.. దాసరి వెంకన్న అలియాస్ చెంచు వెంకన్న, అతని అనుచరులు చెంచు సత్య హరి చంద్రుడు, ఒక మహిళ వీరంతా నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలానికి చెందినవారన్నారు. తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు, రహదారి పక్కన ఉన్న బంకులను పగలగొట్టి ఆహార పదార్థాలు, సిగరెట్లు, గ్యాస్ వంటి వస్తువులను దొంగతనం చేస్తున్నట్లు తెలియవచ్చిందని ఎన్‌పి కుంట ఎస్సై ఒక ప్రకటనలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండని హెచ్చరించారు. ఇళ్లను తాళం వేసి వదిలే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండని, లేదా తక్షణ సహాయం కోసం 100కు గాని ఎన్‌పికుంట ఎస్సైని 9440901885కు ఫోన్ చేయాలని కోరారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్ శేషారెడ్డి

**పుట్లూరు, జూలై 17 ప్రభాతవార్త**

పుట్లూరు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం తహశీల్దార్ శేషారెడ్డి పరిశీలించారు. బూత్‌ల్లో కనీస సౌకర్యాలపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ వెంకటనారాయణ, గ్రామ సర్వేయర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి రూ.10 వేలు అందజేత

**యాడికి, జూలై 17 ప్రభాతవార్త**

మండలంలోని రాయలచెరువు మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి చదువుతున్న క్రిష్టిపాడు గ్రామానికి చెందిన విద్యార్థిని నిధి విద్యాభ్యాసం కొరకు గురువారం రాయలచెరువు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మినారాయణశ్రేష్టి 10 వేల రూపాయలు అందచేశారు. విద్యాభ్యాసంలో ప్రథమ శ్రేణిలో వచ్చే ఈ విద్యార్థినికి తరచూ ఆర్థిక సమస్యలు ఎదురవుతున్నట్లు సమాచారం తెలుసుకొని లయన్స్‌క్లబ్ సభ్యులు ఈ నగదు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో విద్యాభివృద్ధికి ఆర్థిక సమస్యలు ఎదురవుతే తామున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్ష్మినారాయణశ్రేష్టి, రవి, సత్యనారాయణ, శేఖర్, ఇస్మాయిల్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మందులు కొన్న ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలి

## పుంగనూరు ఏడిఏ శివకుమార్

బత్తలపల్లి జూలై 17 ప్రభాతవార్త



ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

ఎరువుల దుకాణాలలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు కొన్న ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని పుంగనూరు ఏడీఏ శివకుమార్ ఆదేశించారు. గురువారం బత్తలపల్లి మండలంలో డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి ఆదేశాల మేరకు పుంగనూరు ఏడిఏ శివకుమార్, విజిలెన్స్ డిపార్ట్మెంట్ నుండి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం శివన్న, వ్యవసాయ అధికారి ప్రసాద్, బత్తలపల్లి మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనిఖీలలో 15.105 మెట్రిక్ టన్నుల రూ. 3,05,000 వేలు విలువ కలిగిన ఎరువుల అమ్మకమును తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. మాట్లాడుతూ మండలంలోని ఎరువులు, విత్తన దుకాణదారులు ఖచ్చితంగా స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలన్నారు. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొన్న ప్రతి రైతుకు తప్పక బిల్లులు ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డు పైన స్టాక్ వివరాలు నమోదు చేయాలని, ఖచ్చితంగా స్టాక్ రిజిస్టర్లు అప్డేట్ చేసుకోవాలని, ఎరువుల రోజు వారీ అమ్మకపు వివరాలను ఈపాస్ మిషన్ నందు తప్పక నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపైన ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకొనబడునన్నారు. తనిఖీ అధికారులు తనికి కొరకు వచ్చినప్పుడు చాలా మంది ఎరువుల దుకాణదారులు మూతవేయడం జరిగినదని, అటువంటి వారిపైన ప్రత్యేక నిఘా ఉంచి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఏవో ఓబిరెడ్డి హెచ్చరించారు.

# ఆగస్టు 15 వరకు కంది విత్తుకోవచ్చు

వజ్రకరూరు జూలై 17 ప్రభాతవార్త



వ్యవసాయ అధికారులకు సూచనలు ఇస్తున్న ఏడిఏ సత్యనారాయణ

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో కందిని ఆగస్టు 15 వరకు విత్తుకోవచ్చని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏడిఏ సత్యనారాయణ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఆయన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు ఉన్న సమస్యలను రెవెన్యూ అధికారులతో కలిసి పరిష్కరించాలన్నారు. కౌలు రైతులకు కార్డులు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. మండలానికి ఒక డ్రోన్ మంజూరైందన్నారు. గ్రామంలో కొందరు రైతులు యూనిట్ గా ఏర్పడి, డ్రోన్ మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. డోన్ ఖరీదు 9,80,000 కాగా,ఇందులో రైతులు రెండు లక్షల రూపాయలను చెల్లించాల్సి ఉంటుందన్నారు. 7,80,000 బ్యాంకులో రుణంగా ఇస్తాయన్నా రు. 80 సబ్సిడీ వర్తిస్తుందన్నారు. బుకింగ్ ను మరో రెండు రోజుల్లో ప్రారంభిస్తామన్నారు సిబ్బంది రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంటూ రైతులు కు నాణ్యమైన సేవలందించాలన్నారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మధుకర్ ఏ ఈ ఓ లు భరత్, జ్యోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించండి



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నరసింహనాయుడు

బత్తలపల్లి, జూలై 17 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీడీఓ నరసింహనాయుడు సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 కార్యక్రమంపై గ్రామ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు, ఏఎన్ఎంలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సి పనులు. చర్యలను వివరిస్తూ బుక్లెట్ను విడుదల చేశారు. అందులో సమగ్ర సమాచారాన్ని పొందుపర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శ్రీనివాసులు. మండలస్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, డిజిటల్ ఆసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఎంపీపీ

అమరాపురం జూలై 17 ప్రభాతవార్త



అంగన్వాడి సందర్శన దృశ్యం

మండల పరిధిలోని హేమావతి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం2ను అమరాపురం మండల పరిషత్ అధ్యక్షుడు కెంకెర ఈరన్న గురు వారం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నా రులను ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు చిన్నారులకు మరియు గర్భవతులకు బాలింతలకు అందించాలని సంబంధిత అంగన్వాడీ కార్యకర్తకు సూచించారు. అదేవిధంగా చిన్నారుల హాజరును పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని అంగన్వాడీ కార్యకర్త కు మరియు ఆయనకు సూచించారు.

# నేడు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం

అమరాపురం జులై 17 ప్రభాతవార్త



వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ,ఎంపీపీ ఈరన్న

మండల కేంద్రమైన అమరాపురం నందు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నేడు అనగా శుక్రవారం మధ్యాహ్నం2 గంటలకు వీరశైవ కళ్యాణమంటపం నందు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఎం వాగేష్, అమరాపురం ఎంపీపీ ఈరన్న తెలిపారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో అమరాపురం మండలంలో ఏర్పాటు చేసినట్లు, ఇందులో ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ ఆక్టివిటీ సెక్రటరీ వజ్రభాస్కర్ రెడ్డి విచ్చేయుచున్నారు. కావున అమరాపురం మండలంలోని రాష్ట్ర నాయకులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అమరాపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ విభాగం అధ్యక్షులు ,మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# కల్పవల్లి 17వ వార్షిక మహాసభ

## కల్పవల్లి సంరక్షిత మహిళల పాత్ర చాలా కీలకం మేరీ వట్టమట్టమ్

రొద్దం. జులై 17 ప్రభాతవార్త



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సికె గంగూలి

కల్పవల్లి వృక్ష పెంపకదారుల పరస్పర సహాయ సహకార సంఘం 17వ వార్షిక మహాసభ మండల పరిధిలోనే కోగిర వన సంరక్షణ ప్రాంతంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గత సంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాల నివేదిక, ఆడిట్ రిపోర్ట్ కొత్త ఆడిట్ ఎంపిక ఆర్థిక నివేదిక కల్పవల్లి సొసైటీ పాలకవర్గ మార్పులు చేర్పులు గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేసి గంగూలి మాట్లాడుతూ గ్రామ ఉమ్మడి వనరులను ఆస్తిగా భావించి సంరక్షించుకుంటేనే ప్రజల జీవనోపాదులు వ్యవసాయం ఆధారపడి ఉందని తెలియజేశాడు. మేరీ వట్టవట్టమ్ మాట్లాడుతూ కల్పవల్లి సంరక్షిత ప్రాంతంలో మహిళల పాత్ర చాలా కీలకమని యువత కూడా ముందుకు రావాల్సి ఉంటుందని పిలుపునివ్వడం జరిగింది టింబెక్టివ్ కలెక్టివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య మాట్లాడుతూ ఈ ప్రాంతం కరువు ప్రాంతం కల్పవల్లి సంరక్షిత ప్రాంతం ఉండటం చాలా ముఖ్యమని ప్రపంచంలో పర్యావరణాన్ని జీవరాశులను కాపాడుకోవడం మెరుగుపరచుకోవడం ముఖ్య ఉద్దేశమని తెలియజేయడం జరిగింది. అనంతరం యువత కోలాట ప్రదర్శన పౌరాణిక వేషాలు భవాని సీను మాయలపక్కీరు సన్నివేశాలు ఎంతో ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో గ్రామాల వన సంర్నక్ష కమిటీ సభ్యులు ప్రెసిడెంట్లు డైరెక్టర్లు టింబక్టివ్ కలెక్టివ్ సిబ్బంది కల్పవల్లి కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో శివాలయంలో హోమాలు

ధర్మవరం రూరల్ జూలై 17 ప్రభాతవార్త



శివుని వద్ద హోమం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలో షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయం నందు 41 ఒక్కరోజు పూర్తయిన సందర్భంగా పరమేశ్వరునికి షిరిడి సేవా సమితి ఆధ్వర్యంలో వేద పండితుల మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలను హోమాలను సాంప్రదాయ పద్ధతిలో కలశ పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. శివునికి అభిషేకాలు అనంతరం తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించారు.

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకే ఎన్నికలు..



విద్యార్థులతో రిషి పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి

ధర్మవరం రూరల్ జూలై 17 ప్రభాతవార్త

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యతాయుత ఆలోచనలు ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకే విద్యార్థులు ఎన్నికలు నిర్వహించడం జరిగిందని రిషి పాఠశాల ప్రిన్సిపల్ స్వరూప్ సింగ్ తెలిపారు. పట్టణంలో బెంగళూరు రోడ్ కేతిరెడ్డి కాలనీ సమీపానగల రిషి పాఠశాల యందు గురువారం విద్యార్థుల ప్రతినిధి ఎన్నికలు ఉల్లాసపరితంగా జరిగాయి. ఈ ఎన్నికల నందు ప్రతి విద్యార్థి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తితో విద్యార్థుల్లో న్యాయకత్వ లక్షణాలు అభివృద్ధి బాధ్యతాయుత ఆలోచనలు ఆత్మవిశ్వాసం సామర్థ్యత, విలువలు పెంపొందించిందికే ఈ ఎన్నికల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్ రెడ్డి, రవీంద్ర, రంగారెడ్డి, కళ్యాణి, విద్యార్థులు పాల్గొన్నారు

# పట్టపగలే రెండు ఇళ్లలో చోరీ..

మడకశిర టౌన్ జూలై 17 ప్రభాతవార్త



చోరీ జరిగిన ఇళ్లను పరిశీలిస్తున్న అర్బన్ సీఐ నగేష్

పట్టణంలోని శివపురం ప్రధాన రహదారిలో పట్టపగలే ఒకే రోజు రెండు ఇళ్లలో భారీ చోరీ జరిగింది. నాగేంద్రప్ప భార్య ఇంటికితాళాలు వేసుకుని బ్యాంకు పని నిమిత్తం బ్యాంకు కు వెళ్ళగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటికి వేసిన తాళాలను పగల నాగేంద్ర ఇంట్లో 70 వేల రూపాయలు నగదు,కొంత బంగారు నగలు ఒకఇంట్లో దోచుకెళ్లినట్లు ఇంటి యజమాని నాగేంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోఇంట్లో ఆ ఇంటి యజమాని గార్మెంట్స్ కు పనికివెళ్లడంతో ఆఇంటిలో ఎంతవరకు చోరీ అయిం దని సమాచారం ఆఇంటి యజమానురాలు వచ్చేంతవరకు సమాచారం ఉండదని పోలీసులు తెలిపారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి క్లూస్ టీం రప్పించి వేలి ముద్రలు తీసుకున్నారు. ఒకే రోజు రెండు దొంగతనాలు జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు,

# నాసా కాంటెస్ట్‌లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

కొత్తచెరువు జులై 17 ప్రభాతవార్త



నాసా కాంటెస్ట్ లో ప్రతిభ చూపిన విద్యార్థుల ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం

నాసా ప్రాజెక్ట్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ చూపి స్పేస్ అగ్రికల్చర్ లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ బాలకృష్ణతెలిపారు. ఈ సంద ర్భంగా బుధవారం శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ప్రభుత్వ విద్యాశాఖ ఏడి లాజర్ విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపం చంలో విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్రీయ విజ్ఞానంలో కూడా రాణించా లన్నారు, ఇలాంటి విజయాలు విద్యార్థుల నైపుణ్యాన్ని అంకితభావాన్ని, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఇర్షాద్, డీన్ వసంత్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎస్ఐ

## రికార్డులు లేని వాహనాలు, రౌడీ షీటర్లను కార్డెన్ సెర్చ్‌లో విచారించిన ఎస్ఐ



నర్సాంబూదిలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న ఎస్ఐలు, పోలీసులు

అగళి, జులై 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సాంబూది గ్రామంలో పెనుకొండ డిఎస్పీ మడకశిర సిఐ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. రొళ్ల ఎస్ఐ వీరాంజినేయులు, ఎస్ఐ వీరేష్, ఏఎస్ఐలు శ్రీరాములు, బషీర్, జమేదార్లు సూర్య ప్రకాష్, చంద్రనాయక్, కానిస్టేబుల్ శివన్న, సిబ్బంది నర్సాంబూది వీధివీధిలోనూ నిశితంగా పరిశీలించి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గురువారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఈ తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారు గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై చర్యలు తప్పవన్నారు. రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహించారు. రౌడీ షీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. కర్ణాటక అక్రమ మద్యం అమ్మేవారు, తాగి అల్లర్లు సృష్టించే వారు, గ్రామాల్లో అల్లర్లు సృష్టించే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డులు లేని ద్విచక్ర వాహనాలకు సిసి, డిఎల్, ఇను స్రెన్స్ లాంటివి తప్పనిసరిగా ఉండాలని సూచించారు. దొంగ ద్విచక్ర వాహనాలు ఉన్నాయా, లైసెన్సులు లేని తుపాకులు ఉన్నాయా, లాంటి వాటిని కూడా పరిశీలించారు. సామాన్యుల రక్షణే పోలీసుల ధ్యేయమని దానికి ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

# నత్తనడకన రీ సర్వే

## - సిగ్నల్స్ సమస్యతో సతమతం

అగళి, జులై 17 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల బూ రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టింది. అగళి మండలంలో ఒక్క ఏకెడి హళ్లిలో మాత్రమే ఈ రీ సర్వేను పూర్తి చేశారు. ఈ సర్వే వల్ల రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఒకరి భూమి మరొకరు దున్నుకోవడం, ఒకరి పేరు బదులు మరో రైతు పేరు ఉండటం, విస్తీర్ణంలో తేడా ఉండటం, హద్దుల వ్యత్యాసం లాంటివి లేకుండా భూ సర్వే చేస్తే ఇలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయి. భూ సర్వే చేసిన వెంటనే వారు మ్యూటేషన్‌కు దరఖాస్తు చేసుకుని, 1బి తీసుకుని పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకోవచ్చు. ఈ భూ సర్వే లేని కారణంగా భూములున్నా భూముల్లో వ్యత్యాసాలు ఉండటం, ఒకరి భూమి మరొకరు సాగుచేసుకుంటున్నారు కానీ పట్టాదారు పాసుపుస్తకాలు ఉండటం లేదు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉంటేనే ప్రభుత్వం నుంచి అందే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సబ్సిడి ఎరువులు, విత్తనాలు, ట్రాక్టర్లు, ట్రాలీలు, ఎరువులు, మందులు పంట రుణాలు పొందవచ్చు. అందుకే ప్రభుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టింది కానీ సిగ్నల్స్ రిగా ఉండకపోవడం వల్ల రీ సర్వే సమయంలో రైతుల భూముల వివరాలు సక్రమంగా నమోదు కాకపోవడంతో రీ సర్వే నత్తనడకన సాగుతోంది. ఫలితంగా రెవెన్యూ సమస్యలు ఏళ్ల తరబడి అలాగే ఉంటున్నాయి. అందుకే సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రీ సర్వే సక్రమంగా జరిగే విధంగా లోటుపాట్లు లేకుండా రీ సర్వే చేసి రైతులకు సంబంధించిన భూములను వారికి చేరే విధంగా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# కుల దురంహకారంతోనే కారంచేడు దారుణ హత్యలు..!

- -ఎస్సీ, ఎస్టీ సంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి
- -'కారంచేతు నెత్తుటి గాయాలకు 40 ఏళ్ళు' పేరుతో ప్రదర్శన
- -డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద మృతవీరులకు నివాళి

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త



ఉరవకొండ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కుల దురహంకారంతోనే కారంచేడు దళితుల దారుణ హత్యలు జరిగాయని ఆ మాయని గాయాలు ఎప్పటికీ మర్చిపోలేనివని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేపీసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అన్నారు. గురువారం ఉరవకొండ పట్టణంలోని క్లాక్‌టవర్ కూడలిలోగల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం కారంచేడు మృత వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాకేహరి, చాబాల గ్రామసర్పంచ్ మల్లెల జగదీష్ మాట్లాడుతూ 1985 జూలై 17న ప్రకాశంజిల్లా చీరాల సమీపంలోని కారంచేడు గ్రామంలో అగ్రకులస్తులు ఏడుగురు మాదిగలను ఊచకోతకోసి నిర్దాక్షిణ్యంగా చంపేశారన్నారు. దారుణ హత్యలను దేశవ్యాప్తంగా ఆందోళనలు, నిరసన జ్వాలలతో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారన్నారు. దళితులకు చెందిన మంచినీళ్ళ బావి దగ్గర అగ్రకులస్తుడు బర్రెను కడిగి నీళ్లను అపరిశుభ్రం చేస్తున్నారని దళిత మహిళ అడిగినందుకు ఓర్చుకోలేని అగ్ర కులస్తులు మూకుమ్మడిగా మాదిగ వాడపై కత్తులు, బరిసెలు, కొడవళ్ళు, గొడ్డళ్లతో దాడిచేసి బీభత్సం సృష్టించి నరమేధం సృష్టించారన్నారు. ఆ నరమేధానికి 40 సంవత్సరాలు నిండాయని ఆనెత్తుటి గాయం ఎన్నటికీ మారదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎం.బి.చెన్నరాయుడు, ఎంఆర్‌పీఎస్ నాయకులు రాయంపల్లి సోమశేఖర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, వెలిగొండ ఓబన్న, పాల్తూరు ఆనంద్‌రాజు, బండారు సురేష్‌బాబు, లత్తవరం చంద్రశేఖర్, మోపిడి వన్నూరుస్వామి, యల్లప్ప, చాబాల అశోక్, భార్గవ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు

## జిల్లా తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్

గుడిబండ జులై 17 ప్రభాతవార్త



జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైకాపా కు కానీ మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప కు కానీ లేదని తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి వస్తే నామినేషన్ పత్రాలను చింపేసినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా మా పార్టీ నాయకులను కార్యకర్తలను అధికార మదంతో పోలీస్ స్టేషన్లో కొట్టినప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకు రాలేదా అంటూ ఈర లక్కప్ప పై మండిపడ్డారు. గత ప్రభుత్వం లో మీ ఎమ్మెల్యే వసూల్ రాజా ఉన్నప్పుడు మడకశిర అభివృద్ధి శూన్యమని ఇప్పుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు గారు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తరుణంలో దాన్ని చూసి కౌన్సిలర్లు తాము కూడా భాగస్వాములు కావాలనే సంకల్పంతో మడకశిర నగర పంచాయతీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపడం జరిగిందని, ఫిరాయింపులను తెలుగుదేశం పార్టీ ప్రోత్సహించదని, అనవసరమైన విమర్శలు మానుకోవాలని ఈరలక్కప్ప ను హెచ్చరిస్తున్నానని అన్నారు.

# 1,200 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ స్టేషన్ల విభజన

- -ఉరవకొండ నియోజకవర్గంలో 20 పోలింగ్ స్టేషన్ల గుర్తింపు
- -రాజకీయ పార్టీల సమావేశంలో ఈఆర్‌వో డి.తిప్పేనాయక్



ఈఆర్‌వో డి.తిప్పేనాయక్ ఆధ్వర్యంలో జరిగిన రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం దృశ్యం

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

నియోజకవర్గంలో 1,200 మంది ఓటర్లకు మించి ఉన్న పోలింగ్ స్టేషన్లను విభజిస్తున్నట్లు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ అన్నారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం 149 ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్‌వో డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గంలో 20 పోలింగ్ స్టేషన్లలో 1,200 మందికి మించి ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో విడపనకల్లు మండలంలోని విడపనకల్లు (పీఎస్ 26), కరకముక్కల (పీఎస్ 38), పాల్తూరు (పీఎస్ 40, 42, 45), వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల (పీఎస్ 51), ఉరవకొండ మండలంలోని ఉరవకొండ (పీఎస్ 121, 133), వ్యాసాపురం (పీఎస్ 147), నింబగల్లు (పీఎస్ 148), పెద్దముష్టూరు (పీఎస్ 152), బెలుగుప్ప మండలంలో ఎన్.గుండ్లపల్లి (పీఎస్ 185), బెలుగుప్ప తండా (193), వెంకటాద్రిపల్లి (పీఎస్ 209), శీర్పి (పీఎస్ 210), కూడేరు మండలంలోని ఉదిరిపికొండ (పీఎస్ 225), కలగళ్ళు (పీఎస్ 231), ఇప్పేరు (పీఎస్ 238), అరవకూరు (పీఎస్ 241), కడదరకుంట (పీఎస్ 250) ఉన్నాయన్నారు. ఈక్రమంలోనే పెద్ద కౌకుంట్ల పీఎస్ 175ను ఎంపీపీ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నుండి జెడ్పీ ఉన్నత పాఠశాలకు మార్చడానికి, పాల్తూరు పీఎస్ 45ను గ్రామ సచివాలయం నుండి ఇందిరానగర్ ఎంపీపీ పాఠశాలకు మార్చడానికి తీర్మాణం చేశారు. ఈక్రమంలోనే పోలింగ్ స్టేషన్ల పేరు మార్పుపై చర్చించారు. ఈ సమావేశంలో ఏఈఆర్‌వోలు మహబూబ్‌బాషా, అనీల్‌కుమార్, చంద్రశేఖర్, నరేష్‌కుమార్, ఈడీటీ వరప్రసాద్, టీడీపీ నాయకులు ఎస్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, పి.రాజేష్, జి.నాగేంద్ర, వైసీపీ నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా శీనా, బీజేపీ పార్టీ నాయకులు వి.ధనుంజయచారి, బి.బాలకృష్ణ, కె.దేవేంద్రప్ప, ఎం.వెంకటేశులు, సీపీఎం నాయకులు ఎ.రంగారెడ్డి, జి.విరుపాక్షి, జనసేన నాయకులు చంద్రశేఖర్, కేశవ, సీపీఐ నాయకులు ఎం.బి.చెన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించండి

కొత్తచెరువు జూలై 17 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తచెరువు ఎంపీడీవో నటరాజ్ బుక్కపట్నం ఎంపీడీవో ఏవి శ్రీనివాసులు సూచించారు. గురువారం బుక్కపట్నం కొత్తచెరువు ఎంపీడీఓ కార్యాలయాలలో గురువారం పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 2.0 కార్యక్రమంపై గ్రామ కార్యదర్శులకు, సచివాలయ ఉద్యోగులకు, ఏఎన్ఎంలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సి పనులు. చర్యలను వివరిస్తూ బుక్ లెట్స్ విడుదల చేశారు. అందులో గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పొందుపర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో నటరాజ్ , పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, డిజిటల్ ఆసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు



వైసిపి పార్టీని విడి టిడిపిలోకి చేరిన వారికి పసుపు కండువా కప్పి స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

మడకశిర టౌన్ జూలై 17 ప్రభాతవార్త,

వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీ లోకి వలసలు కొనసాగుతున్నాయి. గురువారం పట్టణంలోని బాలాజీ నగర్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో 20 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపి పార్టీలోకి చేరారు, టిడిపి పార్టీలోకి చేరిన వారికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపకండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,మడకశిర మండల పరిధిలోని యూ, రంగాపురం గ్రామంలోని వైసీపీ పార్టీకి చెందిన నాయకులు ఖాసిం సాబ్, ఇమామ్ సాబ్, ఆరిఫ్, సయ్యద్ హుస్సేన్, హుస్సేన్, దస్తగిరి, నూరుల్లా, కరీం, చాందు తదితరులు మాట్లాడుతూ :కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి గత వైసిపి ప్రభుత్వంలో ఏ ఒక్కరోజు కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని పార్టీలో ఉండలేకపో తున్నామని , ఇన్ని రోజులు వైసిపి పార్టీలో ఉన్న నాయకులకు సరిగా గుర్తింపు ఇవ్వలేకపోవడంతో వైసిపి పార్టీలో ఉండలేక తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి, మంజునాథ్, రఘురాం, ఖాషిం, శీన, అంజి,నాయకులు, తదితరులు పాల్గొన్నారు,

# వైసిపి జనరల్ సెక్రటరీగా అంతపు ఈశ్వర్ రెడ్డి నియామకం

తాడిమర్రి జులై 17 (ప్రభాతవార్త)



జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన అంతపు ఈశ్వర్ రెడ్డి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా రామాపురం గ్రామానికి చెందిన అంతపు ఈశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఈశ్వర్ రెడ్డిని పార్టీ అధిష్టానం గుర్తించి కీలకమైన జనరల్ సెక్రెటరీ పదవికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కష్టపడ్డ తమను అధిష్టానం గుర్తించి మండల కమిటీలో సముచితస్థానం కల్పించినందుకు పార్టీకి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి డిసిఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డికి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డికి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. నాయకులు కార్యకర్తల సహాయ సహకారాలతో మండలంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.

09ATP27_09ATP27.qxd 17-07-2025 PM 10:41 Page 1



## అమరాపురంలోకంది విత్తనాల పంపిణీ ప్రారంభం

అమరాపురం జులై 17 ప్రభాతవార్త



కంది విత్తనాలు ప్రారంభం దృశ్యం

మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం మరియు రైతు సేవా కేంద్రాల్లో గురువారం కందులు మరియు రాగులు చిరు సంచుల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు,బిజెపి కన్వీనర్ హనుమంతప్ప, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, సీనియర్ టిడిపి నాయకులు పుల్లికుంట నాగరాజు, మాజీ ఎంపిటిసి నాగరాజుతదితరుల సమక్షంలో గురువారం పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రానికి ప్రభుత్వం ఒక క్వింటాల్ కంది చిరు సంచులు రావడం జరిగిందని నేటి నుండి పంపిణీ చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అమర్నాథ్ రెడ్డి,రైతు సేవా కేంద్రం అధికారులు మోహన్, నరసింహమూర్తి ,పురుషోత్తం రెడ్డి , స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మంజునాథ్,ఫీల్డ్ అసిస్టెంట్ రవి, కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ శకునప్ప, డీలర్ నాగరాజ్, మహా లింగప్పతదితర నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సహకార సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్లు

అమరాపురం జులై 17 ప్రభాతవార్త



బాధ్యతలు స్వీకరించిన దృశ్యం

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయము నందు గురువారం సహకార సంఘం అధ్యక్షుడిగా గణేష్ ,డైరెక్టర్లుగా డాక్టర్ ధనుంజయ, దాదా పీర్లు బాధ్యతలు స్వీకరించారు. స్థానిక వ్యవసాయ సహకార సంఘం సీఈవోలు మంజునాథ్, గురుమూర్తిలు మరియు సిబ్బంది దేవరాజ్, తిమ్మన్న, విశ్వనాథ్, అన్నయ్య, కంప్యూటర్ ఆపరేటర్ భారతి తదితరులు ఘనంగా అధ్యక్షుడిని, డైరెక్టర్లను శాలువా మరియు పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం నందు అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ రైతులకు సహకార సంఘం తరపున ప్రభుత్వం అందించే ప్రతి పథకాలను, రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలను సక్రమంగా అందించి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమం నందు స్థానిక టిడిపి నాయకులు తిప్పే స్వామి, మంజునాథ్, పులి కుంట నాగరాజ్, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధి సూచిక పై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం జులై 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనం నందు గ్రామపంచాయతీల అభివృద్ధి, సూచికపై అవగాహన సదస్సు గురువారం ఎంపీడీవో రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి పరిపాలనఅధికారి విశ్వేశ్వరఆరాధ్య ,ఈఓఆర్డి సుధాకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శిలకు, సచివాలయ సిబ్బందికి మండల స్థాయి అధికారులకు గ్రామ పంచాయతీల అభివృద్ధి పై అవగాహనతో పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ఏ విధంగా చేపట్టాలి మరియు ఆర్థిక వనరులను ఏ విధంగా సమకూర్చుకోవాలి అనే దానిపై ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. గ్రామ కార్యదర్శిలు నరేష్ బాబు ,ఈరన్న, ఈర కరియప్ప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గుర్తు తెలియని శవం లభ్యం

అమరాపురం జూలై 17 ప్రభాతవార్త

అమరాపురం పోలీస్ స్టేషన్ వెనుకవైపు ఉన్న అమరాపురం చెరువు లో ఒక గుర్తు తెలియని పురుషుడు మృతి చెందిన శవం లభ్యమైనట్లు అమరాపురం ఎస్ఐ ఇషాక్ భాషా గురువారం తెలిపారు. మృతి చెంది నాలుగైదు రోజులు అయినందున శవం కుళ్ళిపోయిందన్నారు. గుర్తుపట్టడానికి ఆనవాలు ఏమీ లేవు కావున మీ యొక్క పరిసర ప్రాంతాలలో,అమరాపురంలోని చుట్టుపక్కల గ్రామాలలో కానీ గుడిబండ, ఆగలి , రొల్ల ,మడకశిర మరియు కర్ణాటకలోని పావగడ పరుశురాంపురం, అరసికర ,సిరా తదితర ప్రాంతాలలో ఎక్కడైనా మనిషి తప్పిపోయినట్టు కేసులు నమోదు అయ్యి ఉంటే సంబంధిత వివరాలు అమరాపురం ఎస్సైకి తెలియజేయవలసినదిగా ఫోన్ నెంబర్ 9441825793కి సమాచారం అందించాల్సిందిగా ఎస్సై కోరారు.

## ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలి

-సేవ్ ఆర్డీటీ పేరుతో 600 మంది విద్యార్థులతో హోం మంత్రికు పోస్టుకార్డులు

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

నిస్వార్థంగా పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న ఆర్డీటీ స్వచ్ఛంధ సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని విద్యార్థులు నినదించారు. సేవ్ ఆర్డీటీ పేరుతో గురువారం ఉరవకొండ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో అడ్వకేట్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 600 పోస్టు కార్డులను కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు రాయించారు. ఈ సందర్భంగా డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ మాట్లాడుతూ జిల్లా నుండి లక్ష పోస్టుకార్డులను కేంద్ర హోం మంత్రికి రాయాలన్న లక్ష్యంతో పోస్టుకార్డు ఉద్యమాన్ని అడ్వకేట్ ప్రతాప్‌రెడ్డి చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మండలానికి 1,600 పోస్టు కార్డులను రాయిస్తున్నామన్నారు. ఆర్డీటీ సంస్థ విదేశీ విరాళాలు సమకూర్చుకోవడానికి వీలుగా ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ పరిరక్షణ సమితి జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ లత్తవరం చంద్రశేఖర్, ఆర్డీటీ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు చీకలగుర్కి మారెన్న, సమన్వయకర్త ఆనందరాజు, చాబాల సర్పంచ్ జగదీష్, ప్రవీణ, సునయన తదితరులు పాల్గొన్నారు.




పాఠశాలల విద్యార్థులతో సేవ్ ఆర్డీటీ పేరుతో పోస్టుకార్డులు రాయించిన దృశ్యం

## వారి సేవలు పలువురికి ఆదర్శం

అగళి, జులై 17 ప్రభాతవార్త



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

మండల పరిధిలోని యుటి హళ్లి గ్రామంలో సుదీర్ఘ కాలం పాటు ప్రధానో పాధ్యాయులుగా అమర్‌నాథ్, ఉపాధ్యాయులుగా బసవరాజు సేవలు అందించారని వారి సేవలు అమోఘమని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పారని వారి సేవలను గ్రామస్తులు అంజినప్ప, గ్రామమహిళా సంఘ సభ్యులు కొనియాడారు. గ్రామ మహిళలు గ్రామస్తులు బదిలీ అయిన ఉపాధ్యాయులను పూలహారాలతో దుశ్శాలువాతో పూలు పండ్లు అందించి ఘనంగా సన్మానించారు. బదిలీ అయిన చోట కూడా సేవలను ఇలాగే కొనసాగించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణను నేర్పారని వారు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు

-ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన లేదా మధ్యలోనే ఆపివేసిన నిరుద్యోగ యువకులకు వారి నైపుణ్యాలకు తగిన విధంగా కావలసిన అంశాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఉచిత శిక్షణలో అసిస్టెంట్ సర్వేయర్ కోర్సు 3 నెలలుపాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికేట్‌తోపాటు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందన్నారు. ఈ కోర్సులో శిక్షణకు 10వ తరగతి ఉత్తీర్ణులైన లేదా ఫెయిల్ అయినవారితోపాటు ఆపై చదువుకున్నవారు అర్హులన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువకులు ఈనెల 25వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు మొబైల్ నంబర్ 70138 00115కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ సూచించారు.

## జిల్లాస్థాయి యోగాసన పోటీలకు సిద్ధమవుతున్న విద్యార్థినులు

-శిక్షణ ఇస్తున్న యోగా గురువు నాగమల్లి ఓబులేష్



యోగాసనాల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త

జిల్లాస్థాయి యోగాసన పోటీలకు ఉరవకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థినులు సిద్ధమవుతున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి పర్యవేక్షణలో యోగా గురువు నాగమల్లి ఓబులేష్ వారికి యోగాలోని వివిధ ఆసనాలపై శిక్షణ ఇస్తున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 3వ తేదీన జిల్లాస్థాయి యోగాసన పోటీలు జరుగనుండగా ఆ పోటీల్లో పాల్గొంటున్న బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు ఆగస్టు 2వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు కర్కులం ప్రకారం 12 అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు యోగా గురువు నాగమల్లి ఓబులేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు పద్మజ తదితరులు ఉన్నారు.

## విష జ్వరాల నివారణకు వేగవంతమైన స్పందన

- డి. చెర్లోపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు - గ్రామంలో ఫ్రైడే డ్రై డేపై అవగాహన - ఇంటింటా లార్వా సర్వే



గ్రామస్తులతో మాట్లాడుతున్న వైద్యాధికారి అరుణ్ కుమార్

బత్తలపల్లి, జూలై 17 ప్రభాతవార్త

మండల పరిధిలో ఉన్న డి.చెర్లోపల్లి గ్రామంలో ఇటీవల విష జ్వరాల (డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే జ్వరాలు) కేసులు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం అందిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గురువారం బత్తలపల్లి ప్రాథమిక ఆరోగ్య



జ్వరంతో బాధపడుతున్న చిన్నారి తల్లిదండ్రులకు సూచనలు చేస్తున్న వైద్యాధికారి

కేంద్ర వైద్యాధికారి డా. అరుణ్ కుమార్ నేతృత్వంలో వైద్య బృందం గ్రామాన్ని సందర్శించి, అత్యవసర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడంతోపాటు, ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒకసారి నీటి తొట్టెలు, డ్రమ్ములను ఖచ్చితంగా శుభ్రపరిచి ఆరబెట్టాలని సూచించారు. నీరు నిల్వ ఉంచే అన్ని భద్రతా ఏర్పాట్లు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే ఇంటింటా లార్వా సర్వే, జ్వర సర్వే నిర్వహించి, ఫ్రైడే డ్రై డే అనుసరణ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నివారణకు దోమతెరల వాడకం, వ్యక్తిగత పరిశుభ్రత, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం వంటి జాగ్రత్తలు తప్పనిసరి అని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో పలు చోట్ల ప్రజలు వారం రోజులకంటే ఎక్కువ సమయం నీరు నిల్వ ఉంచుతుండటంతో దోమల లార్వా వృద్ధి చెంది ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నట్లు వైద్య సిబ్బంది గుర్తించారు. దీంతో ప్రజలు వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ, దోమల నియంత్రణ చర్యల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. శానిటేషన్, డ్రైనేజీ వ్యవస్థ శుభ్రతపై కూడా గ్రామ సచివాలయ సెక్రటరీకి అధికారికంగా సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి వైద్యాధికారి డా. అరుణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్లు అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, హెల్త్ ప్రొవైడర్ శ్రీదేవి, ఆరోగ్య కార్యకర్త దేవిడ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలమత్తూరులో రోడ్డు ప్రమాదం

- వ్యక్తికి తీవ్రగాయాలు

చిలమత్తూరు, జూలై 17 ప్రభాతవార్త

మండలంలోని సిరా కొడికొండ జాతీయ రహదారిపై రంగారెడ్డి పెట్రోల్ బంకు సమీపంలో రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో మంగళ నిఖిల్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. చెక్‌పోస్ట్ వైపు నుండి వస్తున్న నిఖిల్ బైక్‌కు ఎదురుగా మరో బైక్ వేగంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలతో ఉన్న నిఖిల్‌ను పోలీసులు, స్థానికులు 108లో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0 పై సమీక్ష సమావేశం




సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం రూరల్ జూలై 17 ప్రభాతవార్త

2023-24 సంవత్సరానికి సంబంధించి పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0 పై గురువారం మండల కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0 చాలా కీలకమైన ఉపకరణం. అందరూ సమన్వయంతో పనిచేయాలని. ప్రతి గ్రామాన్ని మెరుగైన ర్యాంకింగ్ వైపు నడిపించాలనే దిశగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. పంచాయతీ అభివృద్ధి సూచిక 2.0 అనేది గ్రామ పంచాయతీల ప్రగతిని 360 డిగ్రీల దృష్టితో అంచనా వేసే ఒక సమగ్ర వ్యవస్థ అని ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ పంచాయతీల భాగస్వామ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, నీటి సరఫరా, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సేవలు వంటి అనేక అంశాలపై ఈ సూచిక ద్వారా ప్రతిపంచాయతీ యొక్క బలాలు, బలహీనతలు గుర్తించబడతాయి. తద్వారా ముందస్తుగా చర్యలు తీసుకొని గ్రామాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు,ఎఎన్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వృక్షాలకు రక్షణ కరువు...!

కరెంటులైన్లకు అడ్డంటూ కొట్టివేసిన విద్యుత్ ఉద్యోగులు...!

మండిపడుతున్న పట్టణప్రజలు...!

ధర్మవరం, జూలై 17(ప్రభాతవార్త)



కరెంటు వైర్లకు అడ్డుగా ఉన్నాయని వృక్షాలను నరికివేసిన విద్యుత్ ఉద్యోగులు

పర్యావరణ పరిరక్షణ పేరుతో ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మొక్కలు నాటే పథకాల ప్రవేశ పెడుతుంటే.. మరోవైపు వృక్షాలను రక్షించాల్సింది పోయి ప్రజల సౌకర్యార్థం అనే పేరుతో ఎంతో కాలంగా ఉన్న మహా వృక్షాలను సైతం ఆలోచన లేకుండా ఉన్నఫలంగా తొలగించేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. మానవాళి మనుగడ కోసం మహా వృక్షాలు ఎంతో అవసరం ముందు వెనుక ఆలోచనలేకుండా వాటిని తొలగించడమే ధ్యేయంగా కొందరి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. తాజాగా ధర్మవరంపట్టణంలోని శివాలయంవద్ద ఎన్నో సంవత్సరాలనుంచి స్థానికులు పెంచి పార్కులా ఏర్పాటు చేసుకున్న చెట్లను ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యంగా కొట్టివేశారంటూ స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శివాలయం వద్ద కరెంటు వైర్లకుఅడ్డుగా ఉన్నాయంటూ ఆలయ కమిటి సభ్యులకు కానీ కాలనీ వాసులకుగానీ చెప్పకుండా తొలగించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. స్థానికులు నిత్యం వృద్ధులు, పిల్లలు ఆ పార్కులో చెట్లకింద సేదతీరుతూ ఉండేవారు. ఇలాంటి చెట్లను నరకడానికి చేతులు ఎలా వచ్చాయని స్థానికులు ఆవేదన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కరెంటు వైర్లకు అడ్డుగా ఉంటే చెట్ల కొమ్మలను తొలగించాలే కానీ ఇలా పూర్తిగా కొట్టికొట్టివేయడం పద్ధతికాదని స్థానికులు మండిపడుతున్నారు. ఒక వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలు పెంచి వాటిని సంరక్షించాలని ప్రకటనలు చేస్తుంటే మరో వైపు ట్రాన్స్కో అధికారులు కరెంటు వైర్లకు అడ్డుగా ఉన్నాయని కొట్టివేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వీటిపై అధికారులు స్పందించి చెట్లను కొట్టివేయకుండా వైర్లకు అడ్డుగా ఉంటే కొమ్మలను మాత్రమే కొట్టివేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

ధర్మవరం, జూలై 17(ప్రభాతవార్త)



26వ వార్డులో సుపరిపాలనతొలిఅడుగులో పాల్గొన్న టీడీపీ నాయకులు

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాం లో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందుతా యని 26వ వార్డు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గురు వారం పట్టణంలోని 26వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా టీడీపీ సీనియర్ నాయకులు టైలర్ గోపాల్ బూత్ కన్వీనర్లు ఉపేంద్ర, చంద్రాయుడు,సల్మా, కో కన్వీనర్లు నరసింహులు, అనిల్ కుమార్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, అందిస్తున్న పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. రాజకీయపార్టీలకు అతీతం ప్రభుత్వం పథకాలను అందిస్తోందన్నారు. ధర్మవరంనియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆధ్వర్యంలో వార్డుల్లో పథకాలు రాని వారిని గుర్తించి వారికి పథకాలు అందేలా చేయడం జరుగుతుందన్నారు. ఇంకా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

## అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు...!

ధర్మవరం, జూలై 17(ప్రభాతవార్త)

ధర్మవరంలోని శివారాంనగర్‌కుచెందిన ఓయువతిపై ఓయువకుడు అసభ్య కరంగాప్రవర్తించడంతో అతనిపై కేసునమోదుచేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. టూటౌన్ సీఐరెడ్డప్ప తెలిపిన వివరాలమేరకు... ధర్మవరంపట్టణం శివారాంనగర్‌కు చెందిన శ్రీనివాసులు కుమార్తె నవ్యశ్రీ బీటెక్ పూర్తీ చేసింది. నాలుగునెలల క్రితం జావా కోర్సు కోసం హైదరాబాద్ కు వెళ్లింది. అక్కడ హాస్టల్లో ఉంటూ కోర్సు చేస్తోంది. నవ్యశ్రీకి రెండేళ్లక్రితం ఆమె ఫ్రెండ్ బర్త్ డేపార్టీలో ధర్మవరం మండలం తుంపర్తికిచెందిన నాగరాజు కుమారుడు ప్రణవ్ పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి నవ్యశ్రీ, ప్రణవ్ లు పోన్లో మాట్లాడుకునేవారు. నవ్యశ్రీ హైదరాబాద్ కు వెళ్లిన మూడునెలల తరువాత ప్రణవ్ కూడా హైదరాబాద్ కు కోర్సు నిమిత్తం వచ్చి నవ్యశ్రీ ఉంటున్న హాస్టల్ సమీపంలో ఉంటున్నాడు. ఈక్రమంలో నవ్యశ్రీ కోచింగ్ కు వెళ్లే సమయంలో ప్రణవ్ వెంటపడుతూ అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు శారీరక కోరిక తీర్చాలని వేధిస్తుండేవాడు. నీవంటే నాకు ఇష్టం లేదని నవ్యశ్రీ చెప్పినావినలేదు. చివరికి వారంరోజుల క్రితం నవ్యశ్రీ ధర్మవరంకు వచ్చింది. అయినా ప్రణవ్ ఫోన్‌చేయడం, నవ్యశ్రీకి సంబంధించిన ఫోటోలను అసభ్యంగా ఎడిట్ చేసి మీ ఫ్రెండ్సు కు, బంధువులకు పంపుతానని, నేను చెప్పిన మాట వినాలని లేకపోతే చంపుతానని బెదిరింపులకు దిగారని సీఐ తెలిపారు. దీంతో ఈ విషయాన్ని నవ్యశ్రీ తల్లిదండ్రులకు చెప్పడంతో గురువారం టూటౌన్ పోలీసుస్టేషన్లో పిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన పిర్యాదు మేరకు ప్రణవ్పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## పేదల కోసమే సంక్షేమ పథకాలు చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

- ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

పావగడ, జులై 17 ప్రభాతవార్త

పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఒక్కరేనని స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షులు హెచ్.వి.వెంకటేష్ పేర్కొన్నారు. ఈనెల 21న పావగడకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వస్తున్న సందర్భంగా గురువారం స్థానిక ఎస్.ఎస్.కె సముదాయ భవనంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పూర్వ భావి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తాలూకాలోని ప్రజలు ఫ్లోరైడ్ నీటితో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని 2018లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో చర్చించగా అందుకు సానుకూలంగా స్పందించి ఫ్లోరైడ్ రహిత నీటిని అందించేందుకు 2,350 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యదే అన్నారు. దానితో పావగడ తాలూకాకు ప్రతి ఇంటికి ఫ్లోరైడ్ రహిత తుంగభద్ర నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారంటీలను ఆదర్శంగా తీసుకొని వేరే రాష్ట్రాల్లో కూడా ప్రవేశపెడుతున్నారని పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. ఈ నెల 21 న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వస్తున్న సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మాజీ మంత్రి వెంకటరమణప్ప మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తాలూకాలో శాశ్వత అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రజలే దేవుళ్ళని ప్రజాసేవే దేవుని సేవగా భావించి పనిచేస్తున్నామన్నారు. జెడియస్ పార్టీ అధికారంలో ఒక్కటైనా శాశ్వతమైన అభివృద్ధి పనులు చేశారా? అని ప్రశ్నించారు. అభివృద్ధి పనులను కూడా అడ్డుకోవడమే జె డియస్ పార్టీ అజెండాగా పనిచేస్తారని ఎద్దేవా చేశారు. ఈ నెల 21 న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పావగడ తాలూకాకు వస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పావగడ మున్సిపల్ చైర్మన్ సుదేష్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు రామాంజినప్ప, గ్యారంటీ యోజన సమితి అధ్యక్షులు పాపన్న, డిసిసి బ్యాంకు డైరెక్టర్ టి.యన్ నరసింహయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేష్, అన్నదానపుర లక్ష్మి నారాయణ, కౌన్సిలర్ టెంకాయల రవి, మాజీ మున్సిపల్ చైర్మన్ శంకర్ రెడ్డి, రంగే గౌడ, లాయర్ వెంకటరామిరెడ్డి, అన్వర్ బాషా , ఫజలుల్లా, రాష్ట్ర మైనారిటీ నాయకుడు షా బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిలికి చిలికి గాలి వానలా మారిన తెల్లవారి జాము గోడ కూల్చివేత

- ఓ ప్రముఖ నాయకునితోపాటు 15 మంది తెలుగు తమ్ముళ్ల పై గోరంట్ల పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు
- ఆర్అండ్‌బీ ప్రహరీ గోడ,చెట్లు కూల్చివేతపై కేసునమోదు
- ఇద్దరు స్థల యజమానులతో పాటు మరో 14 మంది, జెసిపి వాహనం సీజ్.
- శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కల్గించిన ఉపేక్షించం సీఐ బోయ శేఖర్



ప్రహరీ గోడ కూల్చివేసిన స్థలం ఇదే.

గోరంట్ల, జూలై 17 ప్రభాతవార్త

గురువారం తెల్లవారు జామున గోరంట్ల పట్టణంలోని బస్టాండ్ వద్ద గల ఆర్ అండ్ బి బంగ్లా కు సంబంధించిన ఓ ప్రహరీ గోడ నేలమట్టం చేసిన సంఘటన ఓ ప్రముఖ నాయకునితో పాటు మరో 15 మంది తెలుగుదేశం పార్టీ శ్రేణులపై గోరంట్ల పోలీస్స్టేషన్లో కేసు నమోదైన సంఘటన చోటుచేసుకుంది. గోరంట్ల సిఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. గోరంట్ల పట్టణం లోని చిత్రావతి నది ఒడ్డున గల అంబేద్కర్ విగ్రహం వెనుక ఉన్న ఆర్ అండ్ బీ ప్రహరీ గోడ తో పాటు 10 చెట్లు కూల్చివేత లో భాగంగా గురువారం ఆర్ అండ్ బీ ఏ ఈ శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు 16 మందిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ మీడియాకు తెలిపారు, పట్టణంలోని బస్టాండ్ వద్ద గతంలో ఆర్ అండ్ బీ అతిథి గృహం కు సంబంధించిన ఆర్ అండ్ బీ ప్రహరీ గోడ ఉండగా దానికి ఉత్తరం వైపు పట్టణానికి చెందిన దినేష్ మరియు ప్రసాద్ లకు చెందిన ప్రైవేట్ స్థలం ఉంది,అయితే దానికి తూర్పు వైపున రోడ్డు ఉండగా,ఆర్ అండ్ బీ ప్రహరీ గోడ, చెట్లు లేకపోతే మా స్థలం మెయిన్ రోడ్డు కు వస్తుందని,భావించి,నిమ్మల యువ శేఖర్ ను ఆశ్రయించగా..గురువారం ఉదయం ఆర్ అండ్ బీ ప్రహరీ గోడ చెట్లు జేసిబి తో కూల్చి వేయగా, ప్రభుత్వ స్థలం డ్యామేజ్ చేశారని ఏఈ శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయింది వీరిపైనే.... ఆర్ అండ్ బి ఏ ఈ శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థల యజమానులు దినేష్,ప్రసాద్ తో పాటు నిమ్మల యువ శేఖర్,ఋషభ దేవుడు, జయ,మోహన్,నరేష్, కట్టా నారాయణ,జయకృష్ణ,ప్రకాష్ ఆచారి,విఠల చారి,మహేష్, మన్సూర్, గంగాధర్, టెంపో ఆదినారాయణ, జేసీబీ డ్రైవర్ రాముల పై కేసు నమోదు చేసి, జేసీబీ నీ సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ప్రహరీ గోడ ధ్వంసం పై కారు డ్రైవర్ల అసోసియేషన్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గోడ కూల్చివేసిన స్థలం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా టాక్సీ డ్రైవర్ గా జీవనం సాగించుకుంటూ అక్కడ ఒక షెల్టర్ ఏర్పాటు చేసుకున్నామని ఈ గోడ కూల్చివేత కారణంగా మా జీవనాధారం దెబ్బతినే పరిస్థితి వచ్చిందని కూల్చివేతకు కారణమైన వ్యక్తుల్లో ఒకరు కారు డ్రైవర్లకు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురి చేశారని గోడ కూల్చివేసిన సంఘటనపై ఎవరైనా సాక్ష్యం చెబితే మీ అంతు చూస్తామని బెదిరించారని అందుకు నిరసనగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు డ్రైవర్ల ఆశించిన సభ్యులు తెలిపారు.

